01ATP25F_01ATP25F.qxd 25-07-2025 PM 11:09 Page 1

# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 26 జూలై 2025 పేజీలు : 04


## పాఠశాల నుండి వెళ్లిపోయిన విద్యార్థులు దొరికారు

**గురువారం పాఠశాల నుండి వెళ్లిపోయిన నలుగురు విద్యార్థులు హాస్టల్ కు విద్యార్థులు రాలేదని పోలీస్ స్టేషన్‌లో వార్డెన్ ఫిర్యాదు**

తిరుపతిలో దొరికిన విద్యార్థులు ,పాఠశాలలో విచారణ చేస్తున్న డివైఈవో శ్రీనివాసరావు

**అనంతపురం న్యూటౌన్,జూలై 25 ప్రభాతవార్త**

అనంతపురం మూడవ రోడ్డు లో ఉన్న బీసీ బాయ్స్ హాస్టల్ లో వసతి పొందుతూ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న నలుగురు విద్యార్థులను హెచ్ఎం మంచిగా ఉండాలని మందలించినందుకు గురువారం ఉదయం చెప్పకుండా వెళ్ళిపోయారు. సాయంత్రం 4:30 గంటలు అయిన విద్యార్థులు హాస్టల్ కు రాలేదని వార్డెన్ మస్తాన్ గుర్తించి సిబ్బందితో చుట్టుపక్కల వెతికించారు. అయినా కూడా ఆచూకీ లభించకపోవడంతో రాత్రి 8 గంటలకు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో వార్డెన్ ఫిర్యాదు చేశారు. వెంటనే సీఐ శాంతి లాల్ స్పందించి కేసు నమోదు చేసి తన సిబ్బందితో కలిసి పాఠశాల, హాస్టల్, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతంలో గాలించి అర్ధరాత్రి వరకు సీసీ కెమెరాలను కూడా పరిశీలించారు. ఆ నలుగురు విద్యార్థులు రైలు ఎక్కి బెంగళూరు, హైదరాబాద్, తిరుపతికి వెళ్లి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఆయా తరగతి విద్యార్థులను కూడా విచారించగా ఆనలుగురు విద్యార్థులు ముందుగానే ఆ మూడు ప్రాంతాలకు వెళ్దామని మాట్లాడుకున్నట్లు తెలిసింది. శుక్రవారం కూడా రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో గాలించారు. మధ్యాహ్నం వెళ్లిపోయిన వారిలోని ఒక విద్యార్థి తిరుపతి నుండి తన తల్లిదండ్రులకు ఫోన్ చేయడంతో అక్కడ ఉన్నారని విషయాన్ని మూడవ పట్టణ పోలీసులకు తెలియజేశారు. పోలీసులు కూడా తిరుపతి పోలీసులకు సమాచారం అందించి విద్యార్థులను వెతికి పట్టుకున్నారు. ఆ తర్వాత అనంతపురం మూడవ పట్టణ పోలీసులు తిరుపతికు ప్రత్యేక వాహనంలో వెళ్లి ఆ విద్యార్థులను క్షేమంగా రాత్రి దాదాపు 12 గంటలకు అనంతపురం పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చారు. శనివారము ఉదయం పోలీసులు విద్యార్థులను వారి తల్లిదండ్రులకు అప్పగించనున్నారు. పాఠశాలలో డీవైఈఓ విచారణ:నలుగురు విద్యార్థులు పాఠశాల నుండి చెప్పపెట్టకుండా వెళ్లిపోయిన ఘటనపై శుక్రవారం మధ్యాహ్నము అనంతపురం డివైఈఓ శ్రీనివాసరావు పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలకు వెళ్లి హెచ్ఎం, ఉపాధ్యాయులు, ఆయా తరగతుల విద్యార్థులను విచారించారు. విచారణ నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేస్తామని తెలిపారు. ఊపిరి పీల్చుకున్న అధికారులు: బీసీ బాయ్స్ హాస్టల్ లో వసతి పొందుతూ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులను హెచ్ఎం మంచిగా ఉండాలని మందలించడంతో చెప్పపెట్టకుండా అక్కడినుండి వెళ్లిపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు చాలా టెన్షన్ కు గురయ్యారు. ఎట్టకేలకు విద్యార్థులు శుక్రవారం సాయంత్రం నాటికి తిరుపతిలో దొరకడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థులకు ఏమి కాకుండా క్షేమంగా తిరిగి వచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులను కనుగొనడంలో కీలక పాత్ర పోషించిన మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ శాంతి లాల్ , తన సిబ్బందికి విద్యార్థుల తల్లిదండ్రులు, బీసీ హాస్టల్ వార్డెన్ మస్తాన్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కళ్యాణదుర్గానికి అభివృద్ధి అజెండాతోనే వచ్చా.! అభివృద్ధి చేసి చూపిస్తా..!

**- అభివృద్ధిని పట్టించుకోని గత వైసిపి పాలకుల పాలనను విమర్శించి లాభం లేదు. - బాలికోన్నత పాఠశాలను అభివృద్ధి కోసం కృషి చేస్తా**

**- గాంధీ సర్కిల్ ను అత్యాధునికంగా తీర్చిదిద్దుతా - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

కోటవీధిలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సురేందర్ బాబు , బాలికోన్నత పాఠశాలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

**కళ్యాణదుర్గం, జూలై 25 ప్రభాతవార్త :**

కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చేయాలనే అజెండా తోనే తాను వచ్చానని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు కళ్యాణదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధి, మేధా వీధిలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురాతనమైన శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయంలో అర్చకుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కోటవీధిలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించి లబ్ధిదారులకు పెన్షన్లు తల్లికి వందనం పథకాలు అందిన అంశాన్ని ఆరా తీయడంతో పాటు వారికి ఉన్న సమస్యలను చర్చించారు. అనంతరం బాలికోన్నత పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలోనూ ముందుకు రావాలని, బాలిక విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పాఠశాలలో గతంలో నిర్వహించిన నాడునేడు కార్యక్రమం అస్సవ్యస్థంగా సాగిందని, పాఠశాలలో పాఠశాల గదులను ఆధునీకరించి, మెరుగైన వాష్ రూమ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం మేడా వీధిలో పర్యటించి ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. మేడ మిగతా 4 లో..

## జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఉన్న కేసులపై చంద్రబాబు, లోకేష్‌లు ఆలోచనలు చేయాలి

**- ఆయనపై ఉన్న కేసులన్నీ తుప్పు పట్టిన బస్సుల కొనుగోళ్ల కేసులే.. - డిపిఓను బ్లాక్ మెయిల్ చేసి బెదిరించాడు**

**- ఏఎస్‌పి వద్ద నుంచి సూట్‌కేసులు అందడం వల్లే ధర్నా నిలుపుదల చేశారా.. - తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధ్వజం**

**అనంతపురం, జులై 25 ప్రభాతవార్త బ్యూరో**

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తరచూ నాకు అన్యాయం జరిగిందని, నాపై అక్రమ కేసులు పెట్టారని, నాకు న్యాయం చేయానలి తరచూ చెబుతుంటారు. జెసి ప్రభాకర్‌రెడ్డిపై ఉన్న కేసులు గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ఆలోచన చేయాలని ఆయనపై ఉన్న కేసులకు సంబంధించి ఎఫ్ఐఆర్‌లు తెప్పించుకుని తగిన చర్యలు తీసుకోవాలని వైసిపి నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అనంతపురంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పెద్దారెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన వన్నీ అక్రమాలని బిఎస్-3, బిఎస్-4 వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేశాడని, అందుకు సంబంధించే కేసులు నమోదు అయ్యాయని, తప్పుడు సర్టిఫికెట్లతో వాహనాలు

మాట్లాడుతున్న తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధ్వజం

కొనుగోలు చేసినట్లు అధికారులు నివేదికలు ఉండటంతో కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ విధంగా చేసిన తప్పుడు పనులపై కేసులు ఉంటే నాకు చంద్రబాబు, లోకేష్ న్యాయం చేయాలని జెసి ప్రభాకర్‌రెడ్డి అడగడంలో అర్థం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు ఒక వేల నేనే తప్పు చేశానని భావిస్తే మీ వద్ద ఆధారాలు ఉంటే తగిన చర్యలు తీసుకోవచ్చని సంబంధిత ఆధారాలను పోలీసు అధికారులకు ఇచ్చి కేసులు పెట్టుకోవచ్చని కేతిరెడ్డి పెద్దారెడ్డి వెల్లడించారు. జెసి ప్రభాకర్‌రెడ్డి, చేసేదంతా నేరాలేనని, తాను తప్పులు చేస్తూ ఇతరులపై నింధలు వేస్తుంటారని ఆయన ఆరోపించారు. మా సతీమణిని ఇంటికి వచ్చి తిట్టాడని జెసి ప్రభాకర్‌ఱెడ్డి చెబుతుంటాడని ఆయన గుర్తు చేశారు. నేను వారి ఇంటికి వచ్చి తిట్టినట్లు ఉమ అక్క చెబితే వారి ఇంటికి వెళ్లి క్షమాపణ చెబుతానని ఆయన వెల్లడించారు. ఇటీవల డిపిఓ నాగరాజు నాయుడును బ్లాక్‌మెయిల్ చేసే రీతిలో జెసి ప్రభాకర్‌రెడ్డి బెదిరించాడని ఆయన ఆరోపించాడు. ఒకటిరెండు లే ఔట్ల విషయంలో చర్యలు తీసుకోవాలని డిపిఓపై ఒత్తిడి తెచ్చాడని, వారి నుంచి డబ్బులు గుంజడంలో భాగంగా ఈ చర్యలకు పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు. ఒకటిరెండు లే ఔట్లు కాదు మిగతా 4 లో..

## నిఘా నిద్రపోతోంది.. దగా రాజ్యమేలుతోంది..!

**- మూడు నెలల్లో ఖర్చయిన రూ. 55.41 లక్షలపై లెక్కతేలని వైనం - ఒకరి మీద ఒకరు నెపం నెట్టుకుంటున్న అధికారులు**

**- చక్రం తిప్పుతున్న ఓ నాయకుడు, పంచాయతీ సిబ్బంది - యాడికి పంచాయతీలో బినామీల సునామీ**

అవినీతితో అపఖ్యాతి పాలవుతున్న యాడికి పంచాయతి, రూ. లక్షలు వెచ్చించామని చెబుతున్నా పిన్నేపల్లిలో తీరని తాగునీటి సమస్య

**యాడికి(తాడిపత్రి), జులై 25, ప్రభాతవార్త:**

గ్రామ స్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో కీలకమైనది పంచాయతీ.తాడిపత్రి నియోజకవర్గంలో మేజర్ పంచాయతీగా పేరొందిన యాడికి పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై చర్చోపచర్చలు జోరందుకున్నాయి.పంచాయతీ నిధుల వినియోగంపై నిఘా పెట్టాల్సిన అధికారుల పర్యవేక్షణ పడకేయడంతో దగా శృతి మించుతోం దని జనం గగ్గోలఉ పెడుతున్నారు. 5,844 పైగా కుటుంబాలున్న యాడికి పంచాయతీలో 30,547 మంది జనాభా ఉన్నారు. వీరందరికి సత్వర సేవలు అందక, పూర్తి స్థాయి వసతులుసమకూరక పంచాయతీ ప్రగతి కుంటుపడుతోంది. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించేలా చూడాల్సిన ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, ఈఓ,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, మండల ఇంజినీరు, సర్పంచి వంటి వ్యవస్థ ఉన్నప్పటికీ పంచాయతీ నిధి పక్కదారి పడుతోందంటే పర్యవేక్షణ పడకేసిందనే చెప్పాలి.చైతన్యవంతులైన పౌరులున్న యాడికి పంచాయతీలోనే నిధుల దుర్వినియోగం జరుగుతోందంటే నాయకులు, అధికారులు ఏ స్థాయిలో చక్రం తిప్పుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఖర్చయిన రూ.55.41 లక్షల నిధులపై అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తమకు తెలియదంటే తమకు తెలియదని దాటవేస్తుండటం అవినీతి పరాకాష్టకు నిదర్శనమని చెప్పవచ్చు.

**– ఒక వైపు దీనస్థితి..!** ఒకప్పుడు సిబ్బంది వేతనాల చెల్లింపులకు, నిర్వహణకు ఏ మాత్రం వెనుకాడే పరిస్థితి లేని యాడికి పంచాయతీ నెల నెల పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించలేని దుస్థితికి చేరుకుంది. ఉన్నతాధికారులు వచ్చినప్పుడు మర్యాద కోసం తోపుడు బండ్ల వద్ద తెచ్చిన రూ. 300లుకూడా చెల్లించలేని పరిస్థితి పంచాయతీలో నెలకొంది. డీజిల్ లేక వాహనాలను నాలుగడుగులు కదిలించాలన్నా కార్మికులే తోయాల్సి వస్తోంది. నిర్వహణకు నిధులులేక వాహనాలను మూలకు తోయాల్సి వస్తోంది. పిన్నేపల్లి వంటి గ్రామాలకు తాగునీరు అందించడానికి రూ. లక్షల నిధులు వెచ్చించినా ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాల్సి వస్తోంది. రెండు మూడు నెలలకొకసారి పారిశుద్ధ్య కార్మికులు తమ వేతనాలు చెల్లించడం లేదని అధికారులను ప్రాధేయపడటం, పట్టించుకోకపోతే రోడ్డెక్కాల్సి వస్తోంది. ఇదంతా నాణానికి ఒకవైపు పరిస్థితి.

**– మరోవైపు దోచుకున్నోడికి దోచుకున్నంత..!** ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేసినా యాడికి పంచాయతీలో మాత్రం నిధులు నీళ్లలా ఖర్చయిపోతున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ ఆఖరు నాటికి 54 బిల్లుల రూపంలో 55.41 లక్షలు ఖర్చు చేశారు. పామిడికి చెందిన కమ్మర హేమంత్ అనే బినామీ పేరుతో మే 31న మూడు బిల్లుల రూపంలో రూ. 6,78,319 లు, జూన్ 18న రూ. 1,60,000 లు వంతున మొత్తం రూ. 8,38,319 లు నిధులు మంజూరు చేశారు. హేమంత్ తండ్రి నల్లారి సూర్యనారాయణ అనే మరో బినామీ పేరుతో మే 20న రూ. 3,04,556 లు అతని ఖాతాలో జమచేశారు. ఈ ఇద్దరు బినామీలవెనుక ప్రస్తుతం వైద్య సెలవుల్లో వెళ్లిన ఓ జూనియర్ అసిస్టెంట్ హస్తం ఉన్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. శ్రీలక్ష్మీ ట్రేడర్స్ పేరుతో ఏప్రిల్ 16న రెండు బిల్లులు, 17 ఒక బిల్లు, 23న మూడుబిల్లులు, జూన్ 18న రెండు బిల్లుల చొప్పున రూ.11.36 లక్షలు, పులిశేఖర్‌రెడ్డి పేరుతో ఏప్రిల్ 16న అయిదు బిల్లులు, 17న రెండు బిల్లులు వంతున రూ. 8,87,113 లక్షలు నిధులు వారి ఖాతాల్లో జమచేశారు. ఎట్టి చిన్నపుల్లయ్య పేరుతో రూ.1.60 లక్షలు, సచివాలయాలకు నీటిని సరఫరాచేసే వెల్లబోయిన రాఘవ పేరుతో రూ. 1.09 లక్షలు, గొర్తి రుద్రమనాయుడు పేరుతో రూ. 2.66 లక్షలు, ఓం సాయి ఎలక్ట్రికల్స్ పేరుతో జూన్ 18న 3.44 లక్షలు, మిగతా 4 లో..

## ఏసీబీకి చిక్కిన కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ నారాయణస్వామి

**- ఒక భూమి రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఐదు లక్షల లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**- కళ్యాణదుర్గం చరిత్రలో ఇదే అతి పెద్ద అవినీతి చేప**

ఎసిబి అధికారులకు పట్టుబడిన కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ నారాయణస్వామి

**కళ్యాణదుర్గం, జూలై 25 ప్రభాతవార్త :**

కళ్యాణదుర్గం పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ గా పనిచేస్తున్న నారాయణస్వామి ఐదు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విషయం పట్టణంలో సంచలనం సృష్టిస్తోంది. కళ్యాణదుర్గం చరిత్రలో ఇదే అతి పెద్ద అవినీతి చేప అంటూ నేటిజెన్లు చర్చించుకుంటున్నారు. కళ్యాణదుర్గం మండలం నుసికొట్టాల తండాకు చెందిన నాగేంద్ర నాయక్ అనే వ్యక్తి కళ్యాణదుర్గం మున్సిపల్ పరిధిలో ఉన్న ఒకటిన్నర ఎకరా వ్యవసాయ భూమికి రిజిస్ట్రేషన్ కోసం వెళ్ళినప్పుడు తగ్గించి వ్యాల్యుయేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ ను సంప్రదించగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్నందున ఎక్కువ ధర పలుకుతుందని తక్కువ ధర చేసి రిజిస్ట్రేషన్ చేయాలంటే ఐదు లక్షలు డిమాండ్ చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యాక డబ్బులు చెల్లించి అంశంపై కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఈనెల 17వ తేదీ రిజిస్ట్రేషన్ పూర్తి కాగా ఒప్పందం మేరకు ఐదు లక్షల కోసం సబ్ రిజిస్టర్ నారాయణస్వామి, నాగేంద్ర నాయక్ పై ఒత్తిడి చేస్తూ మిగతా 4 లో..

## అంతర్‌రాష్ట్ర గుప్త నిధుల ముఠా అరెస్ట్

అరెస్టు చేసిన నిందితులను చూపుతున్న పోలీసులు

**గుంతకల్లు, జూలై 25 ప్రభాతవార్త**

అంతర్‌రాష్ట్ర గుప్త నిధుల ముఠాను రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ట్రైనీ డిఎస్‌పి అష్రఫ్‌అలీ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ ఎన్.రాఘవేంద్రప్పతో కలిసి మీడియాకు వివరాలు వెల్లడించారు. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామానికి చెందిన తిమ్మాపురం రాము, ఇదే మండలం కమలపాడు గ్రామానికి చెందిన బురుజుల బోయ శ్రీనివాసులు, గుంతకల్లు మండలం దోనిముక్కల గ్రామానికి చెందిన మేకల దేవేంద్ర, గజరాంపల్లికి చెందిన జయ పరశురాముడు, తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడ గ్రామానికి చెందిన పసుపుల మహేందర్, ఇదే మండలం నానాజీపురం గ్రామానికి చెందిన మాడ మహేందర్, బోరబండ గ్రామం అవంతినగర్ కాలనీకి చెందిన ముద్దనూరి సురేంద్ర, వికారాబాద్ జిల్లా పరిగి మండలం రూపాన్‌పేట్ గ్రామానికి చెందిన ఇరికల వెంకటేశులు, కోసిగి మండలం, బిజాపురం గ్రామానికి చెందిన మిగతా 4 లో..

## కటుదిటంగా జిఎస్‌టి వసూలు చేయండి టి టి

### జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

**శ్రీ సత్యసాయి జిల్లా, జూలై 25 , ప్రభాతవార్త ప్రతినిధి**

అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిఎస్టి కట్టుదిట్టంగా వసూలు చేయాలని శ్రీసత్యసాయిజిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వాణిజ్య పన్నుల శాఖతో పాటు ఇతరసంబంధిత శాఖలఅధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, పన్నుదారులనుండి జిఎస్టీ సక్రమంగా వసూలుచేయడానికి సంబంధిత శాఖాధికారులు కృషి చేయాలన్నారు. ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ నుంచి టాక్స్ పరిధిలోకి రాకుండా ఉన్న సంస్థలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఒక వేళ టాక్స్ పరిధిలోకి వచ్చినట్లయితే వసూలు చేయాలన్నారు. ఈనేపథ్యంలో రిజిస్ట్రేషన్ షేరింగ్ విధానాన్ని పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. డీఫాల్టర్స్ బ్యాంక్ అటాచ్మెంట్ విషయంలో, లీడ్ బ్యాంక్‌తో పాటు ఇతర బ్యాంకులకు కూడా రిజిస్ట్రేషన్ డేటాబేస్ యాక్సెస్ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపుల ముందు టాక్స్ డిడక్షన్ తప్పనిసరిగా అమలు చేసి రెవెన్యూ లోటును నివారించాలన్నారు. అన్ని ప్రొఫెషనల్ సర్వీసుల సంస్థలు, విద్యా సంస్థలు, ఇంజినీరింగ్/మెడికల్ ప్రొఫెషనల్స్ జీఎస్టీకి తప్పనిసరిగా నమోదు కావాల్సిందిగా ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలో జీఎస్టీ రిజిస్టర్డ్ వార్డుల సమాచారం సేకరించి, పన్నులు విధించే ప్రక్రియను బలోపేతం చేయాలని సూచించారు. జిల్లాలో పన్నుల వసూలు పెంపునకు సంబంధిత శాఖలు, బ్యాంకులు, స్థానిక సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్థిరాస్తుల గుర్తింపు, బకాయిల వసూళ్ల సందర్భంలో ఆస్తులను జప్తు చేయడంలో రెవెన్యూ శాఖ, పన్నులు ఎగవేస్తున్న నకిలీ పన్ను చెల్లింపుదారుల గుర్తింపు, కేసుల నమోదు, ఎన్ జి టి పి కేసులలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసు శాఖ, మైనింగ్ లైసెన్సులు మంజూరు చేసే ముందు జి.ఎస్.టి రిజిస్ట్రేషన్ ధృవీకరణ లైసెన్సుల పునరుద్ధరణ సందర్భంలో వాణిజ్య పన్నుల శాఖ (సి టి డి) నుండి "బకాయిలు లేవు" సర్టిఫికెట్లు పొందేందుకు నిబంధన విధించడం, వాణిజ్య పన్నుల శాఖ మరియు మైనింగ్ శాఖతో కలిపి సంయుక్త తనిఖీలు నిర్వహించడంలో మైనింగ్, జియాలజీ శాఖ, వాహన యజమానుల నుండి ప్రొఫెషన్ ట్యాక్స్ వసూళ్లలో రవాణా శాఖాధికారులు.. తమ సంపూర్ణ సహకారాన్ని వాణిజ్య పన్నుల శాఖాధికారులకు అందించి పన్నుల వసూలులో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమీషనర్ అనంతపురం, హిందూపురం, ధర్మవరం భాస్కర వల్లి, సుధాకర్ రెడ్డి, చందు, ఎల్ డి ఎం రమణ కుమార్, డిటివో కరుణ సాగర్ రెడ్డి, తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

## నిర్వహణ నిద్దుర పోతుందా..!!

**- రూ.40 లక్షలు విలువ గల మోటార్ల చోరీపై సర్వత్రా చర్చ**

**- ఇప్పటిదాకా పోలీసులకు ఫిర్యాదు చేయని అధికారులు**

**- ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంపై బహిరంగ విమర్శలు**

**గుంతకల్లు, జూలై 25 ప్రభాతవార్త**

కంచె చేను మేసిందా..? లేక అధికార యంత్రాంగం నిద్రపోతోందా అన్నది తేలాల్సి వుంది. రెండు రోజుల క్రితం 40 లక్షలు విలువ చేసే రెండు విద్యుత్ మోటార్లు దొంగతనానికి గురి కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. 240 హెచ్‌పి సామర్థ్యం కలిగి, దాదాపు 5 టన్నులు బరువు గల మోటార్‌తో పాటు, 75 హెచ్‌పి సామర్థ్యం కలిగిన మరో మోటర్‌ను దొంగలు సునాయాసంగా ఎత్తుకుపోవడంతో పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ సొమ్ము పట్ల అధికారులకు ఎంత బాధ్యత వుందోనని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. లక్షలాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ ఆస్తిని ఎత్తుకెళ్లిన ఘటనలు గతంలో ఎన్నడూ లేవు. కేవలం అధికారుల

మందు బాబులు తాగి పడేసిన ఆనవాళ్లు

మోటార్లు చోరీకి గురైన గది

పర్యవేక్షణ లోపం, సిసి కెమెరాలు ఏర్పాటు చేయకపోవడంతో దొంగలు నిఘా పెట్టి మరీ దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అలాగే మోటార్లు వుండే ప్రాంతాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారింది. అయితే గతంలో పనిచేసిన అధికారులు మోటార్లను తరచుగా పర్యవేక్షించే వారు. ప్రస్తుతం అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వున్నాయి. ఇదిలా వుండగా దొంగలు మోటార్లను తీరిగ్గా విప్పి మరీ క్రేన్ సహాయంతో తీసుకుపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రధానంగా అధికారులు చోరీపై ఇప్పటిదాకా పోలీసులకు ఫిర్యాదు చేయలేదని విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా అధికారులు బాధ్యతనెరిగి పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు. మోటార్ల దొంగలు ఎవరన్నది పోలీసులు తేల్చాల్సి వుంది. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ నయూమ్‌అహమ్మద్, మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ, డిఈ షబానా, ఏఈ సుదర్శన్‌లను ప్రభాతవార్త వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెపుతూ దాటవేసే ప్రయత్నం చేశారు.

02ATP27_02ATP27.qxd 25-07-2025 PM 10:13 Page 1



# మురడి ఆంజనేయస్వామిని దర్శించుకొద్దాం రండి

ప్రత్యేక అలంకరణలో మురిడి ఆంజనేయ స్వామి, గాలిగోపురంతో దర్శనమిస్తున్న మురడి ఆంజనేయస్వామి, ఆలయ ప్రాంగణంలో భక్తుల దర్శనార్థమై బారికేడ్లతో సిద్ధం చేసిన ఏర్పాట్లు

డి.హిరెహాళ్ జూలై 25 ప్రభాతవార్త

శ్రావణమాసం మొదలైంది శ్రావణ శనివారం భక్తులు మూడు ఆంజనేయస్వాముల దర్శనార్థమై వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. శ్రావణమాసంలో జిల్లాలో ప్రసిద్ధి చెందిన మురడి ఆంజనేయస్వామితోపాటు మరో రెండుక్షేత్రాలైన నేమకల్లు ఆంజనేయస్వామి, కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి లను ఒకేరోజు దర్శించుకుంటే మహాపుణ్యం లభిస్తుందనిభక్తులనమ్మకం. మురడి ఆంజనేయస్వామి దేవాలయం అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గంలోని డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంలో ఉంది. ఈ ఆలయంలో కొలవై ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం చాలా ప్రాముఖ్యత కలిగినదనిదీనిని స్వామివారిని సజీవ ఆంజనేయుడిగా భక్తులు భావిస్తారు. మురడి, నేమకల్లు, కసాపురం ఆంజనేయస్వామి వారి విగ్రహాలను శ్రీ వ్యాసరాజులు ఒకే సమయంలో ప్రతిష్టించారని ఆయన విజయనగర రాజు కృష్ణదేవరాయల కాలంలో రాజగురువుగా కొనసాగుతున్న కాలంలో ఈ ఆంజనేయ స్వాముల విగ్రహాలను ప్రతిష్టించినట్లు చరిత్ర చెబుతోంది. మురడి ఆంజనేయస్వామి విగ్రహం సజీవంగా ఉన్నట్లు భక్తుల నమ్మకం ఈ ఆలయంలో కొలువైన ఆంజనేయస్వామి విగ్రహం ప్రత్యేకమైనదిగా భక్తులు భావిస్తారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఎలా వెళ్లాలి మురడి ఆంజనేయస్వామిని దర్శించుకోవాలంటే నియోజకవర్గ రాయదుర్గంకు 13 కిలోమీటర్ల దూరంలో ఉంది. రాయదుర్గం ఆర్టీసీ డిపో వారు శ్రావణ శనివారం, మంగళవారం మూడు ఆంజనేయ స్వాముల దర్శనార్థమై ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తారు. సొంత వాహనాల్లో వెళ్లే భక్తులు రాయదుర్గం నుండి పల్లెపల్లి బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన ఆంజనేయస్వామి వారి ఆర్చ్ కింద నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్వామివారి ఆలయం చేరుకొని స్వామివారిని దర్శించుకోవచ్చు. ఏర్పాట్లుపూర్తి ఆలయ ఈవో నరసింహారెడ్డి, సర్పంచు గంగప్ప, ఎంపీటీసీ బోయ గంగాధర, స్వామి వారి భక్తి మండలి సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ ప్రాంగణంలో భారీకేడ్లను ఏర్పాటుచేసి వరస క్రమంలో వెళ్లేలాచేసి వర్షం వచ్చిన భక్తులు తడవకుండా పై కప్పు ఏర్పాటు చేసి జాగ్రత్తలు చేపట్టారు. స్వామివారి దర్శ నార్తం విచ్చేసి భక్తులు వాహనాలను ఉంచుకునేందుకు పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించినట్లు ఆలయ ఈవో, స్థానిక సర్పంచు, ఎంపీటీసీ, తెలిపారు. భక్తులు మురిడి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అనంతరం డి రాహుల్ మండల కేంద్రం సమీపంలోని హిర్దేహాళ్ మీదుగా నేమకల్లు ఆంజనేయస్వామి, గుంతకల్లు సమీపంలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి నా దర్శనార్థం వెళ్లాల్సి ఉంటుంది. రాయదుర్గం ఆర్టీసీ డిపో వారు ప్రత్యేక బస్సుల ద్వారా మూడు ఆంజనేయ స్వాముల దర్శనార్థం భక్తులను చేరవేస్తారు.

## పసుపు కుంకుమ అలంకరణలో రాజరాజేశ్వరి

హిందూపురం టౌన్ జులై 25 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని పులిమితి రోడ్డులో వెలసిన శ్రీ రాజయ్య రాజేశ్వరి అమ్మవారికి శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా శుక్రవారం నాడు పసుపు కుంకుమ అలంకరణలో భక్తులకు ప్రత్యేక దర్శనం ఇచ్చారు. మొదట అమ్మవారికి ఆలయ అర్చకులు రాజ్ కిషోర్ ఆధ్వర్యంలో వివిధ అభిషేకాలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని పసుపు కుంకుమతో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని అష్టలక్ష్మి ఆలయం వివిధ అమ్మవారి ఆలయాల్లో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నాణ్యమైన భోజనాన్ని అందించండి

హిందూపురం టౌన్ జులై 25 ప్రభాతవార్త

డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలిస్తున్న బాబావలి తదితరులు

పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పి,డి,ఎస్,యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి డిమాండ్ చేశారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు కళాశాలలో విద్యార్థులకు సన్న బియ్యంతో అన్నం వండడం లేదని నాణ్యతలేని భోజనాన్ని, కోడిగుడ్లు తక్కువ సైజులో ఉన్న వాటిని అందిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పి,డి,ఎస్,యు విద్యార్థి సంఘం జిల్లా కమిటీ సభ్యు డు నాగేంద్ర, అనుదీప్, నందీష్, నజీర్, మహేంద్ర, నవ తేజ్ లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల విధులను యధావిధిగా కొనసాగించాలి - సిఐటియు

రాయదుర్గం జులై 25 ప్రభాతవార్త

రాయదుర్గం పురపాలక సంఘంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న పనులను మార్పులు చేస్తూ మున్సిపల్ కమిషనర్ గారు తీసుకున్న నిర్ణయం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, తక్షణమే కమిషనర్ గారు స్పందించి ఇంజనీరింగ్ కార్మికులకు పాత పద్ధతిలోనే యధావిధిగా వారికి పనులను అప్పగించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులతో కలిసి మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన చేశారు ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలలో రాయదుర్గం పురపాలక సంఘానికి అనేకమంది కమిషనర్లు మారారు గాని, ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న పనుల పట్ల ఈ కమిషనర్ తీసుకున్న నిర్ణయాన్ని ఏ ఒక్క కమిషనర్ కూడా తీసుకోలేదని అలాంటిది ఈ కమిషనర్ ఇంజనీరింగ్ కార్మికులకు పనులను మార్పులు చేస్తూ తీసుకున్న నిర్ణయం కార్మికులను తీవ్ర ఇబ్బందుల్ చేసేలా ఉందని అన్నారు. కమిషనర్ మాత్రం కావాలనే ఉద్దేశంతో కార్మికులను ఇబ్బందులకు గురి చేసేలా ఈ రకంగా నిర్ణయం తీసుకోవడం సరైనది కాదు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగినటువంటి నిరవధికసమ్మెలో అధికారులు చూపుతున్నటువంటి ఈకక్షసాధింపుచర్యలకు వ్యతిరేకంగా సిఐటి ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర కార్మికులు నిరసనకు ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు మద్దతును తెలుపుతూ పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి తరలిరండి : పాటిల్ బ్రహ్మానంద రెడ్డి

కనేకల్లు జులై 25 ప్రభాతవార్త

పాటిల్ బ్రహ్మానంద రెడ్డి

నేడు శనివారం మండల పరిధిలోని సొల్లాపురం గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వైసిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు. బాబు షూరిటీ మోసంగ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నాము అన్నారు. కనేకల్ మండలం సొల్లాపురం గ్రామమునందు సాయంత్రం 3.గంటలకు నిర్వహిస్తామన్నారు. కావున ఎంపీపీ వైస్ ఎంపీపీలు జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అనుబంద విభాగం అధ్యక్షులు బిటి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరికి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీకంఠపురంలో వసుంధర దేవి ఇంటింటా ప్రచారం

వికలాంగునికి కరపత్రం అందిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్ జులై 25 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకంఠపురం నందు ఎనిమిది, తొమ్మిది వార్డులలో శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ఇంటింట ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె హిందూపురం నియోజకవర్గంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అందుతున్నాయా అని అడుగుతూ కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా శ్రీకంఠపురంలో టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏలు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, జిల్లా టిడిపి అధ్యక్షులు వడ్డే అంజనప్ప, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు మంగేష్, బాచి, చంద్రమోహన్ యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షురాలు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, మున్సిపల్ కౌన్సిలర్లు రాఘవేంద్ర, దుర్గా నవీన్, దుర్గా నాని, శ్రీదేవి, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

## బేలోడులో సుపరిపాలన తొలిఅడుగు భేష్

ఘనంగా గజమాలతో ఘన స్వాగతం పలికిన బేలోడు గ్రామప్రజలు

గజమాలతో ఆహ్వానం పలుకుతున్న పసుపు ప్రజలు

గుమ్మగట్ట జూలై 25 ప్రభాతవార్త

బేలోడులో సుపరిపాలన తొలిఅడుగు బేష్ అంటూ ప్రజలు తో మన్ననలను పొందుతున్న ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం మండల పరిధిలోని బేలోడు అనే చిన్న గ్రామంలో ఏడాదిలో సుపరిపాలన సూపర్ సిక్స్ పథకాలు అందుతున్నాయా లేదా గడప గడపకు వెళ్లి తెలుసుకున్నారు ప్రభుత్వ విప్ కాలవ కు గ్రామ ప్రజలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న విప్ కాలవ

గజ మాల తో స్వాగతం పలికారు డిజే సౌండ్ సిస్టం తో గుర్రాపురథోత్సం పై ఊరేగింపుచేసారు. ఘనంగా గజమాలతో స్వాగతంపలుకుతూ మహిళలు సైతం చిందులువేస్తూ ఉత్సాహంతో ఊరేగింపునిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామం చిన్నదైనా మండలం లోని అత్యధికంగా సూపర్‌సిక్స్ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించారు గోకులం షెడ్డులు ప్రభుత్వ పథకాలు అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలు సూపర్ గా అందాయని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు ప్రభుత్వపథకాలు అందాలంటే ప్రధాన మంత్రి, నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాగుండాలి వారి బాగోగులు కోరాలని తెలిపారు మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి మాట్లాడుతూ...మన రాయదుర్గం నియోజకవర్గానికి పెద్ద కూమారుడుగా బిటిపి ప్రాజెక్టు భైరవుని గా మనకు ధైర్యం చెప్పేటివంటి నాయకులు కాలవ శ్రీనివాసులు అంటూ పేర్కొన్నారు మండల కన్వీనర్ గిరిమల్లప్ప మరియు క్లస్టర్ ఇంచార్జీ కాలవ సన్నన్న మాట్లాడుతూ ... రాష్ట్రం లో సుపరిపాలన సూపర్ గా ఉంది సూపర్ సిక్స్ పథకాలు అర్హులు ఐన ప్రతి ఒక్కరికి అందుతుంది భైరవానితిప్ప ప్రాజెక్టు కు సాగునీరు అందించేందుకు కృషి చేసిన ఘనత కాలవ శ్రీనివాసులు కే చెందుతుందని మాట్లాడారు గడప గడపకు వెళ్ళినప్పుడు సూపర్ సిక్స్ పథకాలు సూపర్ గా అందాయంటు లబ్ధిదారులే చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి మండల కన్వీనర్ గిరి మల్లప్ప క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న గుమ్మగట్ట సదాశివ బేలోడు సంజీవ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరాలో అంతరాయం

గుంతకల్లు, జూలై 25 ప్రభాతవార్త

విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతులు కారణంగా శనివారం నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## అబద్ధపు హామీలతో చంద్రబాబు చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

-మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపు -పార్టీ కార్యాలయంలో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ' కరపత్రాలు విడుదల

బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కరపత్రాలను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూలై 25 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

సంపద సృష్టిస్తా హామీలన్నింటినీ అమలు చేస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టి ఎన్నికలు ముగిసి అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయినా వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు, హామీలన్నీ అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఉరవకొండ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ' కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులనుద్దేశించి వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు సూపర్-6 పేరుతో హామీలిచ్చి ఏడాది పాలన పూర్తిఅయినా వాటిని అమలు చేయడంలేదన్నారు. ఒకటి రెండు హామీలు అమలు చేసినట్లు చెప్పుకొంటున్నా అవి పూర్తిస్థాయిలో అర్హులైన వారికి అందడం లేదన్నారు. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు నెలకు 1,500 రూపాయలు ఆర్థిక సాయం అందించాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాలని మంత్రి అచ్చెన్నాయుడుతో చెప్పించారని విమర్శించారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు ఏటా 20వేల రూపాయలు ఆర్థిక సాయం, యువతకు ఉపాధి అవకాశాలు లేదా నెలకు 1,000 రూపాయలు నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఊసే లేదన్నారు. అమ్మఒడి, ఉచిత గ్యాస్ సిలెండర్ లా ంటి పథకాలుసైత ం పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడంలేదన్నారు. విద్యార్థులకు 6దఫాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కక్ష పూరిత రాజకీయాల కారణంగా కొత్తగా ఒక్క పరిశ్రమ రాకపోగా ఒక్క రూపాయి కొత్త పెట్టుబడి పెట్టడానికి ఎవరూ ముందుకు రావడంలేదన్నారు. అమరావతిలో లక్షఎకరాలతో రాజధాని నిర్మిస్తామని చెప్పడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చుట్టూ ఉన్న ముఖ్య నాయకులను అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టులుచేయిస్తున్నారని ఇందులో భాగంగానే ఎలాంటి సంబంధం లేని ఎంపీమిథున్‌రెడ్డిను లిక్కర్‌స్కాంఅంటూ అరెస్టుచేయడం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులనే కాకుండా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లపై కూడా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతుండటంతో ఆయావర్గాల్లో తీవ్రవ్యతిరేఖత వ్యక్తమవుతోందన్నారు. ఈ విషయాలన్నింటినీ ప్రజల్లో తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, సర్పంచ్ మీనుగ లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, అధికార ప్రతినిధి సి.పి.వీరన్న, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, నాయకులు ఎం.బసవరాజు, జోగి వెంకటేష్, కె.గోవిందు, మోపిడి సర్పంచ్ సిద్దప్ప, జి.ఓబుళమ్మ, కౌకుంట్ల వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విరాళం వితరణ చేసిన వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి. హిరెహాళ్ జులై 25 ప్రభాతవార్త

విగ్రహ ప్రతిష్టాపనకు అన్నసంతర్పణకు బియ్యం విరాళం

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో బియ్యం విరాళం వితరణ చేశారు. శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర సభ్యులతో కలిసి విరాళం అందజేశారు. రాయదుర్గం మండలం డి.కొండాపురంలో ఆదివారం శ్రీపల్లకి రంగనాథ స్వామి విగ్రహ ప్రతిష్టాపన విషయమై స్వామివారి భక్తమండలి సభ్యులు, గ్రామ పెద్దలు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి ని కలుసుకొని స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన విషయమై తెలియపరచి విరాళం కోరారు. అందుకు సమ్మతించిన ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు అన్న సంతర్పణ కోసం 8 బ్యాగులు బియ్యం విరాళంగా అందించారు. విరాళం అందుకున్న స్వామివారి భక్తమండలి సభ్యులు మాట్లాడుతూ కుల, మత రాజకీయాలకతీతంగా అడిగిన తక్షణం తన వంతు సహాయంగా విరాళం అందించి తన దృక్పథం ను చాటుకున్నారని వారు కొనియాడారు. తాను కష్టించి సంపాదించిన సంపాదనలో దేవాలయాలకు, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకు, పేదల వివాహాలకు, అన్న సంతర్పణ కార్యక్రమాలకు కాదనకుండా విరాళం అందజేస్తూ అన్ని సామాజిక వర్గాల వారి నుండి మనసున్న వ్యక్తిగా మన్ననలు పొందడం అభినందించదగ్గ విషయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, తిప్పేస్వామి, లాలెప్ప, మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, చిరు వ్యాపారి గాజుల భీమరాజు, శ్రీ పల్లకి రంగనాథ స్వామి భక్తమండలి సభ్యులు మాజీ సర్పంచ్ రామ్మూర్తి, హనుమంతు, ఆంజనేయులు, గంగాధర్, వెంకటేశులు, నాగరాజు, హనుమంతప్ప, చంద్రన్న పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం

వాహనాలను వేలం వేస్తున్న ఎక్సైజ్ అధికారులు

కంబదూరు, జూలై 25, ప్రభాతవార్త

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడిన 11 వాహనాలను వేలం వేసినట్లు సీఐ సునీల్ కుమార్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, డిటిఎఫ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జయనాథ్ రెడ్డి, సీఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వేలం కార్యక్రమం జరిగింది. వాహనాలు వేలం వేయగా ప్రభుత్వానికి జీఎస్టి తో పాటు రూ.2,16,540 ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు తెలియజేశారు. దీంతోపాటు వివిధ కేసుల్లో పట్టుకున్న అక్రమ మద్యాన్ని , నాటు సారాను కంబదూరు చెరువు కట్ట సమీపంలో ధ్వంసం చేశారు . ఈ కార్యక్రమంలో కంబదూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ , ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యాన్ని ధ్వంసం చేస్తున్న దృశ్యం

## బొలెరోతో తొక్కిస్తున్న కర్ణాటక మద్యం

కనేకల్లు జూలై 25 ప్రభాతవార్త

అక్రమ మందును నాశనం చేస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఈవివిధ కేసులలో పట్టుకున్నట్టు వంటి అక్రమ కర్ణాటక మద్యంను అనంతపురం ప్రొహిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ మోహన్ సంక్షంలో సుమారు 1,76 వేలు రూపాయలు అక్రమ మద్యం ను నేలపై పరిచి బొలెరో తో తొక్కించారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఉమాబాయి సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం జులై 25 ప్రభాతవార్త

మండల పరిధిలోనీ కోనాపురం గ్రామం నందు గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు బదిలీ పై వెళ్లిన ప్రధానోపాధ్యాయు డు మధుసూదన్ నాయుడు ఉపాధ్యాయురాలు లక్ష్మిల కు ఘనంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సత్కరించడంవీడ్కోలు కార్య క్రమం నిర్వహించడం సందర్భంగాపాట శా లయందు వారినిర్వహించి సేవలనుగూర్చి కొనియాడారుఅనంతరంవారిని పూలమాలలు దుస్సాలువులతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత మల్లి సింగిల్ విండో ప్రెసిడెంట్ ఓబులేసు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున ప్రాథమిక ప్రధానోపాధ్యాయుడు నారాయణస్వామి శ్రీనివాసులు మహేష్ ప్రవీణ్ రాధిక తిరుపాల్ హై స్కూల్ కమిటీ చైర్మన్ శేఖర్ మార్కెట్ యార్డ్ మెంబెర్ వీరుపాక్షి ఉప సర్పంచ్ శాంతి మంజు డీలర్లు శీనప్ప నల్లమల్ల నాయకులు పోస్ట్ కరేగౌడ నరసింహలు చన్నమల్ల ప్రకాష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సూడో పాస్టర్లను కట్టడి చేయండి

రాయదుర్గం జులై 25 ప్రభాతవార్త

వి హెచ్ పి అధ్యక్షుడు రాజేష్

రాయదుర్గంలో విచ్చలవిడిగా పాస్టర్ల అవతారం ఎత్తిన కొంతమంది సూడో పాస్టర్లుకట్టడి చేయాల్సిన అవసరముంద ని వి హెచ్ పి అధ్యక్షులు దేవారెడ్డ పల్లి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ మేరకు ఆయన మాట్లాడుతు రాయదుర్గం లో పాస్టర్లు రెండు వర్గాలుగా విడిపోయి తమ తమ వర్గానికి స్మశాన వాటికను చర్చిల నిర్మాణానికి స్థలాలను కేటాయించాలని అధికారులను ప్రజాప్రతినిధులను కలిసి పోటాపోటీగా వినతి పత్రాలు ఇవ్వడం అందరికీ తెలిసిన విషయమే. అయితే మీరు స్మశాన వాటికలకు చర్చి నిర్మాణాలకు స్థలాల కేటాయింపు కోసం వినతి పత్రాలు ఇస్తున్నప్పుడు వినతి పత్రంతో పాటు మీ కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించగలరా అని విశ్వహిందూ పరిషత్ పాస్టర్లను ప్రశ్నిచ్చారు అంతే కాకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఇలాంటి సూడో పాస్టర్లు ఇచ్చే వినతి పత్రాలకు కుల ధ్రువీకరణ పత్రాలు కూడా జోడించి ఇచ్చేలా ఆదేశించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తున్నది. చట్టంపై గౌరవం లేకుండా, చట్టమంటే భయం లేకుండా తమ తమ కుల ధ్రువీకరణ పత్రాలతో అన్ని సౌలభ్యాలు పొందుతూ పాస్టర్లుగా చలామణి అవుతుండడం సబబు కాదని, ధర్మాన్ని నమ్ముకుని తమ కులాన్ని గౌరవిస్తూ కొనసాగుతున్న వారికి మీరు అన్యాయం చేస్తున్నారని విశ్వ హిందూ పరిషత్ తెలియజేస్తున్నది. మీరు నిజమైన పాస్టర్లైతే మతమార్పిడి తర్వాత చట్ట ప్రకారం మీ కుల ధ్రువీకరణ పత్రాన్ని సరి చేసుకోవాల్సిన అవసరం ఉందని అయన సూచించారు.

##

# పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

అనంతపురం, జూలై 25 ప్రభాతవార్త బ్యూరో

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అనంతపురం బిఎస్ఎన్ ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు శుక్రవారం నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఫర్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు అనంతపురం నగరం ఆర్ట్స్ కాలేజీ ఆవరణ ములో పెన్షనర్స్ పెద్ద సంఖ్యలో సమావేశమై మయ్యారు. అక్కడ నుండి క్లాక్ టవర్ వరకు ర్యాలీగా వచ్చి అక్కడ మానవహారం ఏర్పరిచారు. ఇటీవల కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన ఫైనాన్స్ బిల్లులోని చీకటి చట్టమైన పెర్షనర్స్ కు నష్టం కలిగించే అంశాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఇందులో ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం డివిజన్ పోస్టల్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యు లు పాల్గొన్నారు. ముఖ్యమైన డిమాండ్స్ ఫైనాన్స్ బిల్ 2025లోని పెన్షన్ రీవాలిడేషన్ రద్దు చేయాలి, 8వ వేతన సంఘాన్ని వెంటనే నియమిం చాలి, పెన్షన్ కమ్యూటేషన్ రికవరీ 15 నుండి 12 సంవత్సరాలకే కుదించా లి, పార్లమెంటరీ స్టాండింగ్ స్టాండింగ్ కమిటీ సిఫారసుల మేరకు అదనపు పెన్షన్‌ను 65సంవత్సరాల తదు పరి వారికి వర్తింప చేయా లని నినాదాలు చేశారు. అనం తరం ఆల్ ఇండియా అసిస్టెంట్ జన రల్ సెక్రటరీ రాజశేఖరరెడ్డి మా ట్లాడుతూ. బిఎస్ఎన్ఎల్ పెన్షన ర్ల రివిజన్ వెంటనే అమలు చేయాలి, 2007 పే స్కేల్స్ మీద పెన్షన్ ఇవ్వడం అన్యా య మని తెలియజేసారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ఆంధ్రప్రదేశ్, జిల్లా అసోసియే షన్ శాఖ అధ్యక్షులు, పెద్దనగౌడ్ తమ సంఘీ భావాన్ని తెలుపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రిత్వ వైఖరిని ఖండిం చారు. టెలికాం సంఘం తరఫున జిల్లా సెక్రెటరీ కె.పద్మ నాభ చారి, అసిస్టె ంట్ సర్కిల్స్ సెక్రటరీ ఎం శుభాన్, బ్రాంచ్ సెక్రటరీ పి.బాలరంగయ్య, పోస్టల్ పెన్షనర్స్ అసోసియే షన్ అధ్యక్షులు జ.వన్నప్ప, ఆర్.సుధాకర్ పాల్గొన్నారు.

ఎటిపి02 : నిరసన వ్యక్తం చేస్తున్న బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు

# ప్రతి విద్యార్థి నాయకత్వ లక్ష్యణం అలవర్చు కోవాలి

అనంతపురం న్యూటౌన్, జూలై 25 ప్రభాతవార్త

హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి పునాది వేయడానికి విద్యార్థులలో విశిష్ట ప్రతిభ కనబరచాలని విద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో సమతుల్య అభివృద్ధిని సాధిస్తూ పిల్లల బౌతిక, శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టున్నామని జీఎం రామసుబ్బారెడ్డి, సీఈఓ ప్రతాపరెడ్డి, ఏజీఎం శంకరనారా యణ, ప్రిన్సిపాల్ ఈశ్వర్ తెలియజేశారు. విద్యను ఆనందదాయకంగా మార్చడమే మా లక్ష్యంగా ప్రతి విద్యార్థి నేర్చుకునే శైలి, అవగాహన, సామ ర్థ్యానికి అనుగుణంగా నూతన విద్యా విధానం ద్వారా సాంకేతిక విద్య ను ఆసక్తికరంగా మారుస్తూ వారిలో ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా బోధ న విధానాన్ని రూపొందించాము. పాఠశాల విద్యకు తోడుగా నిర్వహించే సహ పాఠ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థు ల్లోని పాఠశాల జీవితాన్ని ఉత్తేజ భరితంగా మార్చి వారి ప్రతిభను వెలికి తీసే క్రీడా, యోగ, ధ్యానం, డిబేట్స్, క్విజ్, కవిత, డ్రాయింగ్, వ్యాసర చనలు, పెయింటింగ్, నృత్యాలు, గేయా లు వంటి పోటీలతో జీవితాన్ని అర్థం చేసుకుని సహపాఠ్యా కార్యక్ర మాలను నిర్వహిస్తున్నాము. ఇందులో భాగంగా ప్రతి విద్యా ర్థికి నా యకత్వ లక్షణాలను నేర్చు కుని విలువైన అవకాశం కల్పిస్తూ ఓటు హక్కుఒక గొప్ప బాధ్యత అనే కాన్సెప్ట్‌తో మా పాఠశా ల లో విద్యార్తులకు ఎన్నికలు నిర్వ హిస్తున్నాము. ఈ ప్రక్రియ ద్వా రా విద్యార్థులు ప్రజాస్వా మ్యాన్ని అర్థం చేసుకొని పౌర బాధ్యతను కలిగి, పాఠశాల అభివృద్ధికి కటు బడి భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు వేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఒక ప్రకటనలో యాజమాన్యం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జీఎం రామసుబ్బారెడ్డి, సీఈఓ ప్రతాపరెడ్డి, ఏజీ ఎం శంకరనారాయణ, ప్రిన్సిపాల్ ఈశ్వర్, అధ్యాపక అధ్యాపకేతర బృం దంతోపాటు విద్యార్థులు పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకుంటున్న విద్యార్థులు

# కూటమి పాలనలో దళితుల పై దాడులు హత్యాచారాలు

## - శింగనమల నియోజకవర్గం వైసీపీ ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షులు అంజి

బుక్కరాయసముద్రం జూలై 25 ప్రభాతవార్త

కూటమి పాలన చేపట్టి సంవత్సరం పూర్తి అయినది. ఈ సంవత్సర కాలంలోనే దళితుల పై దాడులు, మహిళలు,బాలికల పై హత్యాచారాలు ఎక్కవ జరిగాయని శింగనమల నియోజకవర్గం వైసీపీ ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షలు వడియంపేట మంత్రి అంజి ఆరోపించారు.శుక్రవారం వారు విలేకర్లతో మాట్లడుతూ రాష్ట్రంలో జరుగుచున్న దాడులగురించి రాష్ట్ర హోంమ్ మంత్రి జిల్లాకు వచ్చినపుడు కలవాలని జిల్లాలో జరుగుతున్న దాడు లు గురించి వివరించాలనుకుంటే వైసీపీ నాయకులను కార్యకర్తలను కలవనీకుండ హౌస్‌అరెస్టులు చేశారు.తెలుగు తమ్ముల్లు తప్పులు చేయకుంటే ఎందుకు భయపడుతారు.అంతెందుకు ఏడుగుర్రాలపల్లి గ్రామంలో టిడిపి వారు సామూహికంగా దళిత మైనరు బాలిక పై అత్యాచారంచేసి సంఘటన మీకు తెలియదా..ఇంతవరకు ప్రజాప్ర తినిధులు ఎవరైయినా పోయి ఆ కుటుంబంకు మేముఉన్నామని భరోసా కల్పించారా ఎందుకంటే హత్యాచారం చేసినవారందరు టీడీపి వారే కాబట్టి వారిని కాపాడుతున్నారు.వైసీపీ పాల నలో దాడులు జరిగాయ లేక టిడిపి పాలనలో దాడులుజరిగాయా అని టిడిపి నాయకులు ఆత్మవిమర్శన చేసేకోవాలన్నారు.ప్రస్తుతం ఆ బాలిక ప్రసవించింది.ఆ బిడ్డకు తండ్రి ఎవరు ఓసేయ్ రాములమ్మ సినిమాను తలపించేవిధంగా ఆడపిల్లల ఉంది.మహిళల పై అఘాత్యాలు జరుగుతుంటే మీరు మాత్రం ప్రతిపక్షం పై బురదజల్లే ప్రయత్నం చేస్తు న్నారు.ఇది మంచి ప్రభుత్వం సుపరిపాలనకు తొలి అడుగు అని గ్రామాల్లోకి వెళ్తున్నారు.మీకు ప్రజలే సరైయిన బుద్ధిచెప్పుతారు. తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి హామలను మరచిపో యాం న్నారు. తెలుగు తమ్ముల తాటాకు చప్పులకు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎవ్వరు బయపడరన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అంజితో పాటు,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రామాంజినేయులు,సాకే ఆంజనేయులు, రఘు,మాజీ సర్పంచు కాటమయ్య,నార్పల అంజి,రఘు,నిమ్మల భాస్కర్, బండి భాస్కర్,క్రాంతి, తదితిరులు పాల్గొన్నారు.

విలేకర్లతో మాట్లడుతున్న ఎస్సీసెల్ విభాగ అధ్యక్షులు మంత్రి అంజి

# పాల వెల్లువ కేంద్రంలోని పరికరాలు అపహరణ

అనంతపురం రూరల్ జులై 25 ప్రభాతవార్త :

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమూల్ పాల వెల్లువ కేంద్రంలోని పరికరాలు అపహరించిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, రాప్తాడు నియోజకవర్గ చేనేత విభాగం అధ్యక్షుడు ఉట్టి బాలకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకుడు పూజారి రామ్మోహన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాల వెల్లువ కేంద్రంలోని జనరేటర్‌తో పాటు 70 పాల క్యాన్లను దుండగులు అపహరించి తీసుకువెళ్లిపోయారని,మనుషులు ఎత్తేందుకు సాధ్యంకాని టన్నులకొద్ది బరువు ఉన్న జనరేటర్ తో పాటు పాల కాన్లు మాయం కావడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.

రాచానపల్లి పంచాయతీ పరిధిలో చిరంజీవిరెడ్డి కళాశాల దాటిన తర్వాత ఈ పాల వెల్లువ కేంద్రం ఉందని కూటమి ప్రభుత్వం ఏర్పటు అయినా తర్వాత దీనిని కొనసాగించకుండా, వీటి నిర్వహణను గాలికి వదిలేసి మూసేశారని, డెయిరీని సంబంధిత ఉద్యో గులు అప్పుడప్పుడు వచ్చి పరిశీ లించి వెళ్లేవారని, పాల వెల్లువ కేంద్రం వెనుక వైపు ఏర్పాటు చేసిన జనరేటర్ గది షెట్టర్ కు వేసిన తాళం తెరిచి జనరేటర్తో పాటు పాలక్యాలను అపహరించి,అనంతరం తాళం వేసి వెళ్లారన్నారు. దీనిని ఎవరూ గమనిం చ లేదు. అలాగే మరో గదికి వేసిన తాళం పగలకొట్టి 70 పాలక్యా న్లను ఎత్తుకెళ్లారు. మూడు రోజు ల క్రితం అటుగా వెళ్లిన స్థానికులు గమనించి సమాచారం ఇవ్వడంతో సర్పంచ్ ఆంజనేయులు యాదవ్ తో పాటు భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్ ఉట్టి బాల కృష్ణ అక్కడకు చేరుకుని పరి శీలించి, ఇక్కడ జరిగిన విషయాలను పాల డెయిరీ మేనేజర్ నారాయణమ్మ దృష్టికి తీసు కెళ్లాడంతో ఆమె రెండురోజుల క్రితం బాల వెల్లువ కేంద్రానికి వచ్చి పరిశీలించి, అనం తరం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆమె ఫిర్యాదు మేరకు సీఐ శేఖర్ గురువారం సాయంత్రం ఘటనాస్థలాకి వెళ్లి పాల వేలువ కేంద్రాని పరిశీలించారు. ఈ కేసు పై దర్యాప్తు చేసి దొం గలను పట్టుకుని దీని వెను కాల ఎవరున్నా వారందరినీ చట్టం ముందర నిలబె డతామని సీఐ శేఖర్ తెలిపారు.

పాల విల్లువ కేంద్రం (ఫైల్ ఫోటో)

# ఉపాధి హామీ పథకాన్ని బిజెపి నిర్వీర్యం చేస్తుంది - సిపిఐ నాయకులు విమర్శలు

బుక్కరాయసముద్రం జూలై 25 ప్రభాతవార్త

వామపక్షాల పోరాటంతో సాధించుకున్న జాతీయ ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటినుండి నిర్వీర్యం చేయా లని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ పెద్దయ్య అన్నారు.శుక్రవారం బుక్కరా యసముద్రం సిపిఐ మండల కార్యదర్శి మర్రిస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ గతంలో జాతీయ ఉపాధి హామీచట్టానికి బడ్జెట్లో 4,60,000 కోట్ల రూపాయలు కేటాయించిన నిధులను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయిస్తే బిజెపి అధికా రంలోకి వచ్చిన తరువాత ప్రతి సంవత్సరం బడ్జెట్లో నిధులను తగ్గిస్తూ ప్రస్తు తం 86వేల కోట్లు మాత్రమే కేటాయిందన్నారు.కేంద్ర ప్రభుత్వం అదన ంగా రెండు పూటల పనిచేయాలని కూలీల పై ఒత్తిడి చేస్తున్నారు.రెండు పూటల పనివిధానాన్ని రద్దుచేయాలని ఉపాధికూలీల వేతనాలు 10 వారాల వేతనాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు.పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు .కూలీలకు రో జువేతనం 600 లు ఇవ్వాల ని పనిచేసే కూలీలకు మౌలి కస దుపాయాలుకల్పించాలని ప్రభు త్వ న్నిడిమాండ్‌చేశా రు. అనం తపురం జిల్లా కరువు జిల్లా వర్షాలు సరిగ్గాపడవు 20 ఎకరా లు భూమి సామికూడ ఉపాధి పనులకు పోవుచున్నారు. అనం తరం బుక్కరాయ సముద్రం మండల వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఇందులో మండల కార్మిక సంఘం అధ్యక్షులుగా సత్యనారాయణ, మం డల కార్యదర్శి ప్రసాద్,ఉపాధ్యక్షులు రాము ,సహాయకార్యదర్శిలుగా కొండ య్య ,వెంకటేష్, బాబా తోపాటు 9 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నకోవడం జరిగింది.

సమావేశంలో పాల్గొన్న సిపిఐ నాయకులు

# 2025 మెగా డీఎస్సీలో నకిలీ బిపిఈడి సర్టిఫికెట్ దారుల వెరిఫికేషన్ జరపాలి

## - ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్

అనంతపురం న్యూటౌన్, జులై 25 ప్రభాతవార్త

2025 మెగా డిఎస్సిలో నకిలీ బిపిఈడి సర్టిఫికెట్‌దారుల వెరిఫికేషన్ జరపాలని న్యాయం కోసం ఏఐవైఎఫ్ ఏపీ వివిపిఎస్ డిమాండ్ చేస్తూ ఇన్చార్జ్ డిఆర్ఓ రామకృష్ణారెడ్డి కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ వ్యాయమవిద్యా పోరట సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ గౌడ్ మాట్లాడుతూ..2025లో నిర్వహించిన మెగా డిఎస్సిలో వ్యాయామ ఉపా ధ్యాయ పోస్టుల భర్తీలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నట్లు అఖిల భారతీయ యువజన సమాఖ్య రాష్ట్ర కమిటీ, ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్యా పోరాట సమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి అని పేర్కొన్నారు. ఎంతో మంది అభ్యర్థులు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల్లో పని చేస్తూనే తప్పుడు మార్గాల్లో బిపిఈడి సర్టిఫికెట్‌లు పొందినట్లు విశ్వసనీయ సమాచారం ఉందన్నారు. ఈ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, నియామక ప్రక్రి యను పారదర్శకంగా కొనసాగి ంచాలన్నారు. డిఎస్సి నియా మక ప్రక్రియలో న్యాయం, సమానత్వం కోసం మా పోరా టం కొనసాగుతుం దన్నారు. విద్యార్థుల హక్కులను పరిరక్షిం చేందుకు ఈ అంశాన్ని తీవ్రంగా తీసుకోవా లిని ఈఏఐ వైఎఫ్ ఏపీవివిపి ఎస్ రాష్ట్ర నాయక త్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాసులు, అభ్యర్థులు ధనుంజయ, బాబ్జి, రమేష్, నాగభూషణం, మధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# జూలై31 లోపు పంటల భీమా చేయించుకోండి

కూడేరు, జులై 25 ప్రభాతవార్త

పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం కింద కూడేరు మండల వ్యాప్తంగా రైతులు సాగు చేస్తున్న పంటలు పత్తి, వేరుశనగ, దానిమ్మ, బత్తాయి, టమాట, అరటి పంటలకు జూలై నెల31 లోపు పంటల భీమా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శుభకర్ రైతులకు తెలియజేశారు. అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన కింద కంది, పప్పు శనగ, ఎర్ర మిరప, జొన్న, మొక్కజొన్న, ఆముదం పంటలకు కూడా జూలై నెల 31వరకు, వరి పంటకు ఆగస్టు 15లోపు పంట భీమా చేసుకోవాలని రైతులకు సూచించారు. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని అమలు చేయునది అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్. అదే విధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనను అమలు చేయునది ఫ్యూచర్ జనరలి టోటల్ ఇన్సూరెన్స్ సొల్యూషన్స్ అను ఈ కంపెనీల ద్వారా రైతులకు అందజేస్తాయని తెలిపారు.

# పేదలకు సిఎం రిలీఫ్‌ఫండ్ ఒక వరం-ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం జూలై 25ప్రభాతవార్త

అత్యవసర సమయాల్లో కార్పోరేట్ వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొ న్నారు. బెంగళూరు, అనంతపురం, బళ్లారి ఇతరత్ర ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో ఆపరేషన్లు చేయించుకున్న 26 మందికి రూ.17 లక్షల చెక్కులు శుక్రవారం రాయదుర్గంలోని ఆయన స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ...చంద్రబాబు నాయుడు ముఖ్యమ ంత్రిగా బాధ్యత లు స్వీకరించిన నాటి నుంచి ఒక రాయదుర్గం నియోజక వర్గంలోనే ముఖ్య మం త్రి సహాయ నిధి కిం దరూ.కోటి 20 లక్షలు డబ్బులు తీసుకువచ్చి పేదల ందరికీ పంచడం జరిగిందన్నారు. అత్యవసర సమయాల్లో చికిత్స చేయించు కున్న కుటుంబాలకు బాసటగా నిలుస్తున్న ప్రభుత్వం భారత దేశంలో చంద్ర బాబు నాయుడు ప్రభుత్వమే అని చెప్పడానికి ఎంతో ఆనందం గా ఉం దన్నారు. బాధితులు అందరిని ఆదు కోవడానికి ఎప్పుడు ముందుం టాన నీ హామీ ఇచ్చారు. రాయదుర్గ ం ని యో జకవర్గంలో ఇలాంటి వాళ్లు ఎవరైనా ఆర్థికంగా ఇబ్బందులు పడ తా ఉంటే వాళ్లకి కూడా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యా ర్డ్ ఛైర్మన్ హనుమంతరెడ్డి, మండల కన్వీనర్లు గిరిమల్లప్ప, కురుబ హను మం తు, క్లస్టర్ ఇంఛార్జీ కాలవ సన్నన్న, సర్పంచ్ నాగరాజు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే

# ఈనెల 27న మాదిగ ఉద్యోగుల సమాఖ్య నియోజక వర్గ సదస్సు

అనంతపురం న్యూటౌన్, జులై 25 ప్రభాతవార్త

ఈనెల 27న ఉదయం 10 గంటలకు కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో జరుగు మాదిగ ఉద్యోగుల సమాఖ్య కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల సదస్సులో మాదిగ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ తెలి పారు. జిల్లాలో మాదిగ ఉద్యోగుల సమాఖ్యను మరింత బలోపేతం చేయ డంలో భాగంగా ఈనెల 27న మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు, జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ గారు కళ్యాణదుర్గం సదస్సుకు వస్తున్నారని అన్నారు. అన్ని నియోజక వర్గాల్లో మండలాల వారీగా కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించిన తరువాత మొదటి సారిగా జరుగుతున్న మాదిగ ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈమేరకు అనంతపు రంలోని ఉపాధ్యాయ భవన్‌లో కర పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా ఆర్గనై జింగ్ సెక్రటరీ నారాయణస్వామి, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ తదిత రులు పాల్గొన్నారు.

పాంప్లెట్లను విడుదల చేస్తున్న ఎంఈఎఫ్ నాయకులు

# ఏపీ నూర్ భాషా,దూదేకుల ఆర్థిక సంస్థ నెలకొల్పడం హర్షణీయం

అనంతపురం రూరల్, జులై 25 ప్రభాతవార్త :

నూరు భాష, దూదేకుల కులస్తుల కు టిడిపి అండదండగా నిలుస్తూ మా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అనే నినాదంతో కూటమి ప్రభు త్వం ముందుకు సాగుతుందని రాప్తాడు నియోజకవర్గం నూరు భాష దూదే కుల సంఘం సాధికార సమితి అధ్యక్షుడు అల్లిపీరా, దూదేకుల కులస్తులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్య క్షతన అమరా వతిలో 27న జరిగిన క్యాబినెట్ సమావేశంలో కూటమి ప్రభు త్వం లక్ష్యా లను ప్రతిబింబించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం అభినందనీ యమ న్నారు. ముఖ్యంగా మైనారిటీలు అత్యంత వెనుకబడిన నూర్ భాషా, దూదేకుల కులం వారికి ఈ క్యాబినెట్ సమావేశంలో పెద్దపీట వేయడం జరిగిందన్నారు.

ఇప్పటివరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధీనం లో ఉన్న ఏపీ నూర్ భాషా, దూదేకుల సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ స్థానంలో కొత్తగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ఆర్థిక సంస్థను నెలకొల్పుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం హర్షణీయ మన్నారు. టీడీపీతోనే దూదేకు లకులస్తులకు గతంలో న్యాయం జరిగిందని, ఇప్పుడు కూడా కూట మి ప్రభుత్వం నూర్ భాషా, దూదేకులకు ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరే షన్ కేటాయిం చటం చాలా ఆనందదాయకమని రాప్తాడు నియోజకవర్గం నూరు బాషా దూదేకుల సంఘం సాది కార సమితి అధ్యక్షుడు అల్లిపీర, నోరు భాష దూదేకుల కులస్తులు సం తోషం వ్యక్తం చేశారు. ప్రభు త్వ నిర్ణయాన్ని రాప్తాడు నియోజ కవర్గం, అనంత రూరల్ మండలంలోని నూర్ భాషా, దూదేకుల సామాజిక వర్గానికి చెందిన వారంతా స్వాగతిస్తూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే చిత్రపటాలకు నూరు భాష, దూదేకుల సంఘం సాధికార సమితి అధ్యక్షుడు అల్లీపీరా అధ్యక్షతన దూదేకుల కులస్తులు సిండికేట్ నగర్ లో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.

సీఎం డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.

# దూదేకుల కులస్తుల కల సాకారం

## -ఎన్డీఏ ప్రభుత్వంలో కార్పోరేషన్ ఏర్పాఉ చారిత్రాత్మకం - చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

పామిడి జూలై 25 ప్రభాతవార్త

ఎన్డీఏ ప్రభుత్వం దూదేకుల నూర్ భాషా కార్పోరేషన్ ఏర్పాటు చేయడటం తో దూదేకుల కులస్థుల కళసాకారం అయిందని పేర్కొన్నారు.పామిడి నగర పంచాయితీ చైర్మెన్ గౌసుపీర పేర్కొన్నారు.టిడిపి నాయకులు,దుదేకుల కులస్థులు కలిసి శుక్రవారం ఆపార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి అంబే ద్కర్,ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులు ఆర్పించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఎన్డీఏ ప్రభుత్వం ఊదేకుల నూర్ భాషా కార్పోరేషన్ ఏర్పాటు చేయటం ద్వారా ఆ వర్గాలకు స్వయం ఉపాధి వ్యాపార రుణాలు మంజూరై ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలి పారు.ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ప్రభుత్వ రథసారథి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూదేకుల కులస్థుల కళ సాకారం చేస్తూ వారి ఆర్థిక,సామా జికాభివృద్ధి కోసం దూదేకుల నూర్ భాషా కార్పోరేషన్ ఏర్పాటు చేయటం చారిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్,మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకరచౌదరి,టిడిపి క్లస్టర్ ఇంఛార్జ్ జింకల సంజీవ కుమార్, పట్టణ అధ్యక్ష కార్యద ర్శులు బొమ్మా మోహన్,చీమల రాము,మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి ముహమ్మద్ రఫీ, ఉత్తర కాలువ సాగునీటి సంఘం చైర్మెన్ వెంకటేసు,నాయకులు కబీర్,షేక్షావలి,బాబా ఫకృద్దీన్,కుళ్లాయప్ప, వన్నూ రు,బాబు, ఇమాములు,పల్లె శ్రీనివా సులు,వడ్డే ఆనంద్,సు దర్శన్,శివ, అభిరామ్, హుస్సే న్, వన్నూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

# కెఎస్ఆర్ హైస్కూల్ హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించని లలితేశ్వరి

## నూతన హెచ్ఎంగా బాలకృష్ణ నియామకం

అనంతపురం న్యూటౌన్, జూలై 25 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం (ఎఫ్ఏసీ)గా రెండో సీనియర్ టీచర్ లలితేశ్వరికి బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆ టీచర్ కూడా శుక్రవారం హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించకుండా మొండికేశారు. ఈ విషయం జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి వెళ్లడంతో టీచర్లు, ఉద్యోగులకు జూలై నెల జీతాలకు సమస్య రాకూ డదనే మంచి ఆలోచనతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మూడో సీనియర్ టీచర్ బాలకృష్ణకు హెచ్ఎం (ఎఫ్ఏసీ)గా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాశాఖ ఏడీ మునీర్ బాష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆయనైనా హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరిస్తారా? లేదా? అన్నది తెలియాల్సి వుంది.

**24 ఇయర్స్ స్కేల్ వెనక్కి కట్టించేరా?** కెఎస్ఆర్ హైస్కూల్‌లో మొదట సీనియర్ టీచర్ కె.సి.పద్మజ ఇప్పటికి రెండు సార్లు హెచ్ఎం బాధ్యతలు వద్దు అని జిల్లా విద్యాశాఖ అధికారులకు రాతపూర్వకంగా రాసివ్వడం జరిగింది. అలాగే రెండో సీనియర్ టీచర్ లలితేశ్వరి కూడా రెండు సార్లు వద్దు అని రాసివ్వడం జరిగింది. 24 ఇయర్స్ స్కేల్ (ఫైనాన్స్ బెనిఫిట్స్) తీసు కుంటున్న టీచర్లు హెచ్ఎం బాధ్యతలు వద్దు అని రెండు సార్లు అధికారులకు రాసిస్తే ప్రభుత్వం నుండి 24 ఇయర్స్ స్కేల్ (ఫైనాన్స్ బెనిఫిట్స్) ఎప్పటిను

04ATP25_04ATP25.qxd 25-07-2025 PM 11:08 Page 1



## ఎమ్మెల్యే అమిలినేనిని మర్యాదపూర్వకంగా కలిసిన ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి

### - ఘనంగా సన్మానించిన సింగల్ విండో ప్రెసిడెంట్లు

అనంతపురం, జూలై 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి శుక్రవారం కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా కళ్యాణ దుర్గం, శెట్టూరు మండలాల సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారా యణ, రంగప్ప చౌదరి, డైరెక్టర్లు శ్రీరాములు, కొత్తూరు నాగన్నలు స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురే ంద్ర బాబును, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డిను ఘనంగా సన్మానించారు.. అనంతరం ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవ రెడ్డి, ఏడీసీసీ బ్యాంకు సీఈఓ సురేఖరాణి లు ప్రత్యేకంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును సన్మానించారు.

ఎమ్మెల్యే సురేంద్ర బాబు, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డిని సన్మానిస్తున్న సింగిల్ విండో ప్రెసిడెంట్లు, డైరెక్టర్లు

## ఎట్టకేలకు ఏపీవో నారాయణస్వామిపై చర్యలు

### అనధికారిగా గత డీఈవో సీసీగా కొనసాగుతూ విధులకు డుమ్మా

### విచారణ నివేదిక ఆధారంగా ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ ఫ్రేమ్ చేసిన డీఈవో

అనంతపురం న్యూటౌన్, జూలై 25 ప్రభాతవార్త

దాదాపు ఎడాదిన్నర క్రితం అప్పటి డీఈవో సీసీగా అనధికారికంగా కొనసా గుతూ విధులకు గైర్హాజరు అవుతూ...అటెండెన్స్‌లో ఓడిలు వేసుకో వడం జరిగింది. దీంతో సమగ్రశిక్ష ఏపీవో జె.నారాయణస్వామిపై విచారణ చేసిన నివేదికను పరిశీలించి శాఖపరమైన చర్యలలో భాగంగా ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ ఫ్రేమ్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు కార్యాలయంలో ఏపీవోగా పనిచేస్తున్న గణితం స్కూల్ అసిస్టెంట్ జె.నారా యణస్వామి ఎలాంటి ఉత్తర్వులు లేకుండా, అనధికారికంగా గత డీఈవో ఎం.సాయిరాం సీసీగా కొనసాగుతూ విధులకు గైర్హాజరు అవుతూ ...ఇష్టం వచ్చినప్పుడు సమగ్రశిక్ష కార్యాలయానికి వెళ్లి అక్కడ అటెండెన్స్‌లో ఓడిలు వేసుకోవడం జరిగింది. అలా దాదాపు పదుల సంఖ్యలో ఓడిలు వేసుకోవడం జరిగింది. ఎలాంటి అనుమతి లేకుండా ఓడిలు వేసుకోవడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం. ఈ విషయంపై అప్పట్లో వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి.

దీనిపై అప్పటి ఏడి కృష్ణయ్య (ప్రస్తుతం రిటైర్డ్)ను విచారణ అధికారిగా నియామించారు. ఆయన విచారణ చేసి నివేదికను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేశారు. ఆ ఫైల్ తాత్కా లికంగా పెండింగ్ ఉండటంతో ఈ విషయం డీఈవో ఎం.ప్రసాద్ బాబు దృష్టికి రావడంతో ఆయన ఆ ఫైల్‌ను తెప్పించుకొని పరిశీలించి ఆ ఏపీవోపై ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ ఫ్రేమ్ చేస్తూ రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. అందుకు పది రోజుల్లో సమాధానం రాసివ్వాల్సి వుంది. దానిని బట్టి ఆ తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని డీఈవో తెలిపారు.

**ఆ ఏపీవో మొదటి నుంచి వివాదాస్పదమే ః గణితం స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సమగ్రశిక్ష ఏపీవో జె.** నారాయణస్వామి తీరు మొదటి నుండి వివాదాస్పదంగానే వుంది. ఆయన గత డీఈవో ఎం.సాయిరాం సీసీగా అనధి కారికంగా కొనసాగుతూ పలువురు టీచర్ల పట్ల దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలున్నాయి. అంతే కాకుండా ఇటీవల ఓ దళిత టీచర్‌ను దురు సుగా ప్రవర్తించడంతో గత డీఈవో బి.వరలక్ష్మి స్వయంగా విచారణ చేసి అతనిపై ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ ఫ్రేమ్ చేయ డం జరిగింది. ఈ విషయ ంపై ఆయన డీఈవోకు ఫోన్ చేసి తనపై చర్య లు తీసుకుంటే బీసీ సంఘాల తో ఆఫీసు ముందు ధర్నా చేస్తానని బెదిరించడం జరిగిందని ఆ డీఈ వోనే స్వయంగా విద్యా శాఖ అధికా రులు, ఉద్యోగులు, పాత్రికేయులకు తెలపడం జరిగింది. అంతే కాకుండా ఆయన ఫారిన్ సర్వీస్ గడువు ఈ ఎడాది జనవరికి ముగియడంతో ఎలాంటి ఉత్తర్వులు లేకుండా అలాగే కొన్ని నెలలు కొనసా గడం గమనార్హం. దీంతో అతన్ని తన మాతృశాఖకు సరెండర్ చేస్తూ గత ఏపీసీ అయిన ప్రస్తుత డీఈవో సమగ్రశిక్ష నుండి జిల్లా విద్యాశాఖ కార్యాల యానికి ఫైల్ పంపించడం జరిగింది. అతనికి టీచర్‌గా పోస్టింగ్ ఇస్తున్న సమయంలో డీఈవోపై ఒత్తిడి చేయించడం జరిగింది అప్పటికే అతనిపై ఆర్టికల్ ఆఫ్ ఛార్జెస్ పెండింగ్ ఉన్నాయి. అయినా కూడా ఈ విషయాన్ని తొక్కిపెట్టి వచ్చే జనవరి వరకు రెన్యూవల్ తెచ్చుకోవడం పలు విమ ర్శలకు దారి తీస్తుంది. ఆయన పాఠశాలలకు వెళ్లకుండా చాలా ఏళ్లు ఫారిన్ సర్వీ స్‌లోనే కొనసాగుతున్నారని, అనధికారికంగా చిట్స్ కూడా నిర్వహిస్తు న్నా రని, ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని అధికా రులకు ఫిర్యాదు కూడా వచ్చాయి. ఆయనపై పత్రికల్లో వచ్చిన కథనాలను సోషల్ మీడియాలో షేర్ చేసినందుకు అపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, టీచర్ ఎర్రిస్వామిని బెదిరిం చారని ఆయనే స్వయంగా తెలియజేశారు. అంతే కాకుండా తనపై వార్తలు రాస్తే పోలీసులకు, ప్రెస్ కౌన్సిల్‌కు, హుమ న్‌రైట్స్‌కు ఫిర్యాదు చేస్తానని కూడా విలేఖర్లను బెదిరిం చినట్లు ఆరోపణలు న్నాయి. దీనిని బట్టి చూస్తే ఆయన ఎంత వివాదా స్పదంగా ఉన్నారో అన్నది అర్థం అవుతుంది. ఇలాంటి వివాదాస్పదమైన టీచర్‌ను సమగ్రశిక్షలో ఏపీవోగా కొనసాగిం చడానికి అంతర్యమేమిటో అధికారులకే తెలియాలి.

జిల్లా సమగ్రశిక్ష ప్రాజెక్టు కార్యాలయం

## 71 ఏళ్ల నిరీక్షణ...రూ.కోటితో సిసి రోడ్డు

### - బాలయ్య ఎక్కడున్నా..మనసు పురం ప్రజల వెంటే - తమ్మినాయనపల్లి సిసి రోడ్డుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సతీమణి వసుంధరదేవి

చిలమత్తూరు, జూలై 25 ప్రభాతవార్త

70 ఏళ్ల నిరీక్షణ..ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక దృష్టి, కృషితో ఎట్టకేలకు తమ్మినాయనపల్లి గ్రామానికి సిసి రోడ్డు మంజూరుతో ఆ గ్రామస్తుల్లో సంతోషం నిండింది. శుక్రవారం ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధరదేవి సిసి రోడ్డుకు భూమి చేసి ఆ గ్రామస్తుల సంతోషంలో పాలుపంచుకున్నారు. ఆమె మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గానికి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ ఎక్కడున్నా ప్రతి క్షణం నియోజకవర్గ ప్రజలకు అందే, అందించే, అందేలా సేవలు, సంక్షేమంపై బాలకృష్ణ ఆలోచిస్తూ వుంటారని, మండలంలోని దేమకేతేపల్లి పంచాయితీ తమ్మినాయనపల్లి గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద కోటి రూపాయల వ్యయంతో సిసి రోడ్డు మంజూరుకు బాలకృష్ణ చిత్తశుద్ధితో పనిచేశారన్నారు.

ఈ భూమి పూజలో పాల్గొనడం చాలా ఆనందంగా వుందని, కొన్ని దశాబ్దాలుగా రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న తమ్మినాయనపల్లి గ్రామస్తు లకు త్వరలోనే సిసి రోడ్డు పూర్తవుందని, బాలకృష్ణ ఇచ్చిన హామీలను ప్రజలకు నచ్చేలా చేస్తారనేందుకు ఇదో ఉదాహరణన్నారు. పురం అభివృద్ధికి తెలుగు దేశం ప్రభుత్వం, ప్రత్యే కంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ముందుంటార న్నారు. భూమి పూజకు విచ్చే సిన వసుంధరదేవికి గ్రామస్తులు పూలమా లలతో సత్కరించి ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ రాజకీయ, వ్యక్తిగత కార ్యదర ్శలు శ్రీనివాసరావు, సురేంద్రబాబు, జెడ్ఎ్ టిసి అనూష, మండల కన్వీనర్ శ్రీనివాసు లు, మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి, అంజినప్ప, నాగరాజు, లక్ష్మినారా యణ, బాలాజీ, విశ్వనాథ్, శ్రీనివాసరెడ్డి, ఆశ్వ ర్థప్ప, నందీశప్ప, బ్రహ్మ, స్టేట్ ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ బి.గంగాధర్, జ నసేన మండల కన్వీనర్ ప్రవీణ్, నాయకులు రమణ, లక్ష్మి, సోమశేఖర్, బిజె పి మండల కన్వీనర్ హరి, మండల కన్వీనర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణి వసుంధరదేవికి స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకుడు లక్ష్మినారాయణ

భూమిపూజ చేస్తున్న వసుంధరదేవి

## బాలయ్య కృషితో రానున్న పరిశ్రమలు

### నందమూరి వసుంధర దేవి - రూ. 3 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభం

హిందూపురం జులై 25 ప్రభాతవార్త

నందమూరి బాలకృష్ణ ఎక్కడ ఉన్న హిందూపురం అభివృద్ధి కోసమే తపిస్తూ ఉంటారని, త్వరలో ఈ ప్రాంతంలో పరిశ్రమలు రానున్నాయని దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలు ఇక్కడే ఏర్పడతాయని బాలయ్య సతీమణి వసుంధర దేవి పేర్కొన్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా ఆమె హిందూపురం నియోజకవర్గానికి వచ్చారు. మండలంలోని గోళ్ళాపురం నందు రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం రోజున విద్యుత్ లక్ష్మి వచ్చిందని చెప్పారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సదుపాయం మహిళలకు రానున్నం దున ఇక పండగే పండుగ అన్నారు. విద్యుత్ శాఖ జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్, ఇన్చార్జ్ శ్రీధర్ లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న పరిశ్రమలకు, గ్రామీణ ఫీడర్ కింద ఉన్న పల్లెలకు ఇకనుంచి మరింత మెరుగైన విద్యుత్ సరఫరా అవుతుందని తెలిపారు. అనంతరం కె వీవర్స్ కాలనీలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. మరమగ్గాలకు ప్రభు త్వం ఉచిత విద్యుత్తు సదుపా యం కల్పించి ందని చెప్పారు. ఇక్కడి ప్రజలతో మాట్లాడి నప్పుడు ప్రభుత్వ పథకాలు అమ్మ వడి, పెన్షన్లు, రోడ్లు, డ్రైనే జీలు మొదలగు సదు పాయాలు బాగున్నాయని చెప్పార న్నారు. ఈ కార్యక్రమ ంలో ఎమ్మెల్యే కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, మండల కన్వీనర్ రాము, మున్సిపల్ మాజీ చైర్మన్ అనిల్, మంగేష్, పవన్ కుమార్, జనసేన కన్వీనర్ ఉమేష్, మండల అధ్యక్షులు చక్రవర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రిమోట్ తో సబ్ స్టేషన్ ప్రారంభిస్తున్న వసుంధర దేవి

## కళ్యాణదుర్గానికి అభివృద్ధి అజెండాతోనే వచ్చా.! అభివృద్ధి చేసి చూపిస్తా..!

**మొదటిపేజీ తరువాయి...** వీధిలో ఉన్న మహాత్మా గాంధీ నిలువెత్తు విగ్రహాన్ని మార్చి జాతి గౌరవాన్ని నిలబట్టేలా కొత్త గాంధీ విగ్రహాన్ని, అలాగే పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ప్రతిష్టించి గాంధీ సర్కిల్ ను మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. మేడా వీధిలో అధిక శాతం ఉన్న ఆర్య వైశ్యులతో సమస్యలపై చర్చించారు. అనంతరం ఆర్య వైశ్యులు ఎమ్మెల్యే సురేంద్రబాబును ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనలో రాష్ట్రం లో అభివృద్ధికి అడుగులు ముందుకు సాగుతున్నాయని అన్నారు. వెనుక బడిన కళ్యాణదుర్గంలో కూడా గత వైసిపి పాలనలో అభివృద్ధి అడుగు కూడా ముందుకు సాగలేదని, పాలనంతా అవినీతిమయం చేశారని మండిపడ్డారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో కూడా అభివృద్ధి మాటే లేదని అన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా మురికి నీరు ఏరులై పారుతోందని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించి మురికి నీరు లేకుండా చేస్తామని తెలిపారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్ది అన్ని వీధులలోనూ వార్డులలోనూ సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడంతోపాటు తాగునీటి సమస్య లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వై పి రమేష్, బలిజ సంఘం అధ్యక్షులు బుట్నా తిమ్మరాజు, రాజగోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, సచివాలయ సిబ్బంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన కేంద్ర అధ్యయన బృందం

### - సమస్యలను తెలుసుకున్న అధికారుల బృందం

అమరాపురం జులై 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం గ్రామపంచాయతీ కార్యాల యం సమీపంలో ఉన్న గ్రామైక్య సంఘం భవనంలో శుక్రవారం కేంద్ర అధ్యయన బృందం అధికారి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం స్థానిక సర్పంచ్ వాగేష్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ కార్యక్రమం నందు సత్యసాయి జిల్లా డిడబ్ల్యూఎంఏ పిడి విజయ ప్రసాద్, ఏపీడి శివానంద్ నాయక్, ఎంపీడీవో రామా రావు, వెలుగు వ ఎ సి నాగరాజు,ఈఓఆర్డి సుధాకర్, ఏపీ ఓ శివన్న, హౌసింగ్ ఏఈ త్రిశూల్, ఏపీఎం ముత్యాలప్ప, ఐసిడి ఎస్ అధికా రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర అధ్యయన బృందం అధికారి దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం, పింఛన్ల పంపిణీ, మహి ళా సంఘాల పని తీరు గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మం త్రి ఆవాస్ యో జన పథకంలో నిర్మించిన ఇండ్లు తదితర కార్యక్రమాలను పరిశీలించ డంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమాలను అధ్యయనం చేసి వీటి యొక్క పురోగతిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజల యొక్క సమస్యలను కూడా తెలుసుకొని నివేదిక రూపంలో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధు లకు వికలాంగులకు వితంతువుల ప్రభుత్వం అందించే పింఛన్లు సక్రమ ంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకు న్నారు. ప్రతి నెల ఒకటో తేదీ న తెల్లవారుజామునే తమ ఇంటికి వచ్చి అధికారులు పింఛన్లు అందజ ేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ వాగేష్ మాట్లాడు తూ గ్రామ పంచాయతీలకు 15 ఫైనాన్స్ క్రింద నిధులు లేక కార్యక్రమాలను సక్రమంగా అమ లు చేయడం లేదని ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవి ధంగా ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద గ్రావెల్ కనెక్షన్ నిలిపియడంతో రైతుల పొలాలకు రోడ్లు వేయడం, చెరువులో మట్టి తీయడం వంటి కార్యక్ర మాలు నిలిచిపోయినట్లు దీన్ని పునరుద్ధరించాలని కేంద్ర బృందానికి విన్నవిం చారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద వంద రోజులు పూర్తి చేసిన కూలీల ను అడిగి తెలుసు కోవడంతో పాటు ప్రస్తుతం కూలీ పనులు చేస్తున్న సోమశే ఖర్, మంగళమ్మ ,మంజునాథ్ తదితర కూలీలతో ఉపాధి హామీ పథకం ఏ విధంగా తోడ్పడుతుంది ప్రతి నిత్యం కులికి ఎంత వేతనం పడు తుంది అనే విషయంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసు కున్నా రు. ముఖ్యంగా చేసిన పనులకు సక్రమంగా బిల్లులు వచ్చే విధంగా చూడా లని, పని దినాలను 150 రోజులకు పెంచాల ని పని ముట్లు అందే విధంగా చూడాలని వారు కోరారు. మంగళమ్మ అనే మహిళా కూలి మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా తమ పిల్లలను చదివిస్తు న్నానని, తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని అయితే చేసిన పనులకు కూలీ డబ్బులు సక్రమంగా వచ్చే విధంగా చూడాలని ఆమె కోరారు. అదేవి ధంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గృహాల లబ్ధిదా రులతోపాటు మహిళా సంఘాల సభ్యులతో కూడా ప్రత్యేక సమావేశమైనారు. మహిళా సంఘాల పనితీరు ప్రభుత్వం అంది స్తున్న రుణాలతో పాటు బ్యాంకు లింకేజీ ఇతర కార్యక్ర మాలపై వెలుగు అధికారులతో పాటు మహిళా సంఘాల సభ్యులతో చర్చించారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ పర్యవే క్షణలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన క్రింద నిర్మించిన ఇండ్లను మరియు గ్రామ సడక్ యోజన కింద ఏర్పాటు చేసిన సిసి రోడ్లను బంగారుపాళ్యం పుల్లికుంట గ్రామాల్లో పరిశీలించారు. సిసి రోడ్లు వేసి ఏడాది గడిచిన కూడా బిల్లులు అందించ డంలో ప్రభుత్వాలు తక్షణం బిల్లులు మంజూరు చేయాలని గుత్తేదారులు కోరుతున్నారు. అదేవిధంగా వివి ధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు హను మంతరాయ, సుకుర్ ఈరన్న, పీల్డ్ అసిస్టెంట్ రవి, చంద్రశేఖర్ ,ముద్దరాజు, గిరీష్ ఓంకార్ మంజునాథ్, వెంకటేశ్, ఎర్రగుం టప్ప, తదితరులు పాల్గొన్నారు

సమావేశమైన కేంద్ర బృందం అధికారులు

పనులు పరిశీలిస్తున్న దృశ్యం

## ఏసీబీకు చిక్కిన కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ నారాయణస్వామి

**మొదటిపేజీ తరువాయి...** వచ్చాడు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారు లను ఆశ్రయించగా వలపన్ని గురువారం అనంతపురంలో పట్టుకున్నారు. సంవత్సర కాలంగా కళ్యాణదుర్గంలో సబ్ రిజిస్ట్రార్ గా పనిచేస్తున్న నారా యణస్వామిపై అనేక ఆరోపణలు రావడంతో ఎసిబి అధికారులు కూడా నిఘా పెట్టినట్టు తెలుస్తోంది. ఐదు లక్షల లంచంతో పట్టుబడిన అనంతరం ఏసీబీ అధికారులు కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని క్షుణ్ణంగా తనిఖీ జరు పుతున్నారు. రిజిస్ట్రేషన్ చేయడంలో అక్రమాలకు పాల్పడిన చిట్టా తయారు చేస్తున్నట్టు తెలుస్తోంది. నారాయణస్వామి ఇంటిని సోదా చేసి 15 లక్షల నగ దు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లుగా కూడా సమాచారం తెలుస్తోంది. ఇప్పటికీ ఇంకా కళ్యాణదుర్గం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తని ఖీలు సాగుతూనే ఉన్నాయి. మరో మూడు రోజులలో రిజిస్ట్రేషన్లలో జరిగి న అవకతవకలపై వివరాలు కొలిక్కి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## అంతర్రాష్ట్ర గుప్త నిధుల ముఠా అరెస్ట్

**మొదటిపేజీ తరువాయి...** బట్టగిరి అంజులయ్యలు ముఠాగా ఏర్పడి గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపేవారని తెలిపారు. మండల పరిధిలోని నాగసముద్రం గ్రామ సమీపంలో కొండపై చౌడమ్మ దేవాలయం వద్ద నిధి నిక్షేపాలను శోధించే మెటల్ డిటెక్టర్‌తో తవ్వకాలు జరుపుతున్నారన్నారు. రాబడిన సమాచారం మేరకు గురువారం ఉదయం ఎస్ఐ రాఘవేంద్రప్ప తన సిబ్బందితో కలిసి, గ్రామ పెద్దల సహకారంతో అక్కడికి వెళ్లి నింది తుల ను అదుపులోకి తీసుకున్నారన్నారు. తవ్వకాల్లో బయటపడిన మట్టి కుండ లోని 8 సీసపు గోళీలు, చిన్న కడ్డీలు, పురాతన కాలానికి చెందిన రెండు చి న్న ఉంగరాలు, నాగ పడగ కలిగిన ప్రతిమ, చతురస్ర ఆకారంలో వున్న మ ట్టి ప్రతిమలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే తవ్వకాలకు ఉపయోగించిన టయోటా ఇన్నోవా కార్, అప్పే ఆటో, పార, గడారు, గోళా లు స్వాధీనం చేసుకున్నామ్మన్నారు. ఇదిలా వుండగా పరారైన ఇద్దరు వ్యక్తుల గురించి కూడా విచారించగా వారు కూడా నాగసముద్రం గ్రామానికి చెందిన సూరి, నారాయణస్వామిలుగా గుర్తించామని ఆయన తెలియచేశారు.

## మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తాం.. ఎమ్మెల్యే అమిలినేని

### ఏందిరా బాబు షాదిమహాల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు

కళ్యాణదుర్గం జూలై 25 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలో ఉన్న ముస్లిం షాదిమహాల్ కు తన సొంత నిధులతో మారమ్మత్తు పనులు చేసిన తీరును స్థానిక టీడీ పీ నాయకులు, ముస్లిం సోదరులతో కలసి ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్ర బాబు, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరె డ్డిలు పరిశీలించారు.. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముస్లిం మై నార్టీ పెద్దల సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చిన సమయంలో ముస్లిం సోదరులు ఆహ్వానించగా షాది మ హల్ అద్వాన్న స్థితిలో ఉందని, మరమ్మత్తులు చేయిస్తే సామాన్య కుటుంబాలు ఇక్కడ వివాహాలు, శుభ కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుం టుందని కోరగా ఆరోజే మాట ఇచ్చానని అన్నారు. మాట ఇచ్చినట్లుగానే10 లక్షల రూపాయలు స్వంత నిధులు అందించి, మహల్ పైక ప్పు, వంటశాల పూర్తయ్యాయని తెలిపారు. ఇంకా కొంచెం అభివృద్ధి చేయాల్సి ఉందని తప్ప కుండా అది కూడా చేయిస్తానని భరోసా ఇచ్చారు. అభివృ ద్ధిని చూస్తూ కూడా వైసిపి పార్టీ అసత్య విమ ర్శలు చేస్తూందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారు ఎలా మాట్లాడినా కళ్యాణదుర్గం ప్రాంతం అభివృద్ధే అజెండాగా ముందుకు సాగు తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శర్మష్ వలి, మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ రెహ మాన్,శ్యామీర్ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు

షాది ఖానాలో మైనార్టీల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను పాదికాన చైర్మన్ రెహమాన్ సన్మానిస్తున్న దృశ్యం

## నిఘా నిద్రపోతోంది.. దగా రాజ్యమేలుతోంది..!

పంచాయతీ వాహనం పక్కన పెట్టాలన్నా డీజిల్ లేని దుస్థితి

నిర్వహణ నిధులు లేక కదలలేని స్థితిలో పంచాయతీ వాహనాలు

ప్రజా సమస్యలు తీర్చలేకపోతున్న అధికారుల సమీక్షలు

ఏప్రిల్-జూన్‌ల మధ్యనే రూ.55.41 లక్షలు ఖర్చయినట్లు చెబుతున్న గణాంకాలు

**మొదటిపేజీ తరువాయి...** శ్రీరాములు పేరుతో రూ. 1.71 లక్షలు, హరినాథరెడ్డి చేసిన పనులకు రూ.12 లక్షలు చెల్లించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ చెల్లింపులకు ఎక్కడెక్కడ ఏయే పనులు జరిగాయంటే ఈవో నుంచి ఎంపీడీవో వరకు ఎవరి వద్ద సమాధానం లేదు. మాకు తెలియదంటే మాకు తెలియదని వారు దాటేస్తుండటం విశేషం. సెలవుల్లో వెళ్లిన జూనియర్ అసిస్టెంట్ తిరిగి వచ్చి, రికార్డులు బయటికి తీసేంత వరకు ఏమీ చెప్పలేమని అందరూ ఒకే సమాధానం చెబుతుండటం గమనార్హం. ఈ లెక్కన రూ. 55.41 లక్షలు వెచ్చించి చేపట్టిన పనుల ప్రదేశాలు వీరెవ్వరికీ

– గుర్తులేవంటే పర్యవేక్షణ ఏ స్థాయిలో పడకేసిందో ఇట్టే తెలుసుకోవచ్చు.

ః లక్ష్మేంద్ర వస్తే తప్ప పూర్తి వివరాలు చెప్పలేము–అనురాధ, సర్పంచి, యాడికి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి సంబంధించిన బిల్లులు అన్నీ లక్ష్మేంద్ర వద్ద ఉన్నాయి. అతను విధులకు రాగానే బిల్లులన్నీ పరిశీలించి ఏయే పనులు ఎక్కడెక్కడ చేపట్టామో వివరిస్తాం. బిల్లులు అప్‌లోడ్ చేసే సందర్భంలో సిబ్బంది ఓటీపీ అడిగితే ఈఓ అప్పటికే తన ఓటీపీ చెప్పింటాడు కదా అని నేను కూడా నమ్మకంతో ఓటీపీ చెప్పేస్తుంటాను,

**– మా పరిధిలో ఎలాంటి చెల్లింపులు ఆమోదించలేదు–దేవకుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, యాడికి.** మా గ్రామీణ నీటి సరఫరా విభాగానికి సంబంధించి మేము ఎలాంటి బిల్లులు ఆమోదించలేదు. మా శాఖ పరిధిలో చెల్లించాల్సిన రూ. 90 వేలు పెండింగ్ బిల్లులు ఉన్నాయి.

**– ఆగస్టు 4వ తేదీ వరకు ఆగాల్సిందే–అశ్వర్థ నాయుడు, పూర్వ ఈఓ, యాడికి. :** సిబ్బంది ఎక్కడో పొరపాటు చేసినట్లుంది. సిబ్బంది మీద నమ